

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 05 ఫిబ్రవరి 2024



# సొంత చెల్లిని తిట్టించేవాడు అర్జునుడు ఎలా అవుతాడు?




**హిందూ పురాణ పాత్రలను రాజకీయాలకు వాడుకోవాల్సిన అవసరం లేదు**
**వైసీపీవి దిగజారుడు రాజకీయాలు**
**దేనికి సిద్ధమో... జగన్ సమాధానం చెప్పాలి**
**దేనికి సిద్ధం... మళ్లీ అబద్ధాలు, మోసాలు చేసేందుకా..?**
**సభలు పేరిట పరీక్షలు రద్దు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం**
**మీకు సమాధానం చెప్పేందుకు ఎన్నికల సంగ్రామంలోకి బలంగా వస్తున్నాం... సిద్ధం కండి**
**జనసేన పోటీ చేసే ప్రతి స్థానం గెలవాలి ... దీనికి పటిష్ట ప్రణాళిక అవసరం**
**కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది**
**మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు పార్టీలో చేరిక సందర్భంగా ప్రసంగించిన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: తోడబుట్టిన చెల్లి శ్రీమతి షర్మిల గారిని నోటికి వచ్చినట్లు తిడుతున్న వారిని ప్రోత్సహించేవాడు మహా భారతంలో అర్జునుడు ఎలా అవుతాడు...? సొంత బాబాయిని హత్య చేసిన వారిని వెనకేసుకొచ్చే వాడు గాండీవధారి ఎలా అవుతాడు...? తండ్రి హత్య దోషులెవరో తేలాలని అలుపెరుగని న్యాయ పోరాటం చేస్తున్న మరో చెల్లి డా.సునీత గారికి ప్రాణ హాని ఉందని భయపెట్టేవారికి మద్దతు ఇస్తున్న వాడు సవ్యసాచి ఎలా అవుతాడు...? జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రశ్నించారు. జగన్ సభల్లో ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. మేమేదో ఆయనను ఇబ్బందిపెడుతున్నట్లు, విపక్ష నాయకులను కౌరవులతో పోలుస్తూ తాను అర్జునుడు అంటూ తనకు తానే చెప్పుకుంటున్నారన్నారు. ప్రస్తుతం నడుస్తున్నది కలియుగం.. ఇక్కడ అర్జునులు ఉండరు, కృష్ణులు ఉండరు. నేను పవన్.... ఆయన జగన్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఇష్టానుసారం హిందూ పురాణాల్లోని వ్యక్తుల పేర్లను రాజకీయాలకు వాడుకోవడం మంచిది కాదని హితవు పలికారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు, ఆయన కుమారుడు శ్రీ వల్లభనేని అనుదీప్ వైసీపీని వీడి ఆదివారం తన అనుచరులతో కలిసి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీ బాలశౌరి, ఆయన కుమారుడికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఓడిపోతున్నాను అనే బాధ జగన్ రెడ్డిలో కనిపిస్తోంది. ఆయన పడుతున్న వేదన వర్ణనాతీతం. తాను అర్జునుడు అంటూ ప్రజలు ఆయుధాలుగా మారాలని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ఎవరు దోపిడీదారులో, ఎవరు అవినీతిపరులో ప్రజలకు స్పష్టంగా తెలుసు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన తీర్పు ఇవ్వడానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్నారు. ఇక్కడ ఎవరి స్వగతాలు అవసరం లేదు. నేను ఎప్పుడూ జగన్ ను తగ్గించి మాట్లాడలేదు. వ్యక్తిగత విమర్శలు చేయలేదు. సొంత చెల్లికి గౌరవం ఇవ్వలేనివాడు, ఆమెను ఇష్టారీతిన తిట్టించేవాడు మన ఇంట్లోని ఆడబిడ్డలకు ఎలా రక్షణ ఇస్తాడు. మన ఆడపడుచులను ఎలా కాపాడుతాడు అన్నది ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకోవాలి.



**వైసీపీ ఎక్కడ ఉంటే అక్కడ దిగజారుడుతనం ఉంటుంది**


నన్ను ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా, నోటికొచ్చినట్లు తిట్టినా నేను స్పందించకపోవడానికి కారణం ఉంది. ఇప్పటికే రాజకీయాల పట్ల ఒక రకమైన ఏహ్యాభావం యువతలో ఉంది. నేను కూడా నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఒక తరానికి రాజకీయాల మీద విరక్తి, విసుగు పుడుతుంది. ఈ కారణంతోనే హుందా రాజకీయాలు చేయాలని, హుందాగా మాట్లాడాలనే నా కోపాన్ని, ఆవేశాన్ని నాలోనే దాచుకుంటాను. దిగజారి రాజకీయాలు చేయడంలో వైసీపీ ముందుంది. గతంలో రాజకీయాలు వెగటుగా ఉన్నా కొన్ని మంచి సంప్రదాయాలు ఉండేవి. వైసీపీ వచ్చాక రాజకీయాలు దిగజారిపోయాయి. దేశంలోనే వైసీపీ దిగజారుడు రాజకీయాలు చూసి ఇతర రాష్ట్రాల నాయకులు ముక్కున వేలు వేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితిని వైసీపీ నాయకులు కావాలనే తీసుకొచ్చారు.

**పవర్ స్టార్ అని కాదు ... ప్రజా కూలీ అని పిలవండి**

నన్ను పవర్ స్టార్ అని పిలిస్తే అంతగా నచ్చదు. నా ప్రమేయం ఉండే సినిమాల్లో పవర్ స్టార్ అని పేరు వేయడానికి కూడా ఇష్టపడను. దేశం కోసం పవన్ కళ్యాణ్ ఆలోచిస్తాడు, పని చేస్తాడు అని ప్రజలు తమ మనసుల్లో అనుకునే దానికంటే పెద్ద బిరుదు ఏం ఉంటుంది. అందుకే నాకు సినిమాల్లో కూడా పవర్ స్టార్ అనే పదం అంతగా నచ్చదు. పవర్ స్టార్ అనే కంటే ప్రజా కూలీ అని పిలిస్తే చాలా ఆనందిస్తాను. నాకు మొదటి నుంచి ఆశలు, భయాలు లేవు. ప్రజలకు బలంగా నిలబడాలన్న ఆకాంక్షే నడిపిస్తోంది. అడ్డదారిలో పదవులు పొందాలి అని ఏనాడు అనుకోలేదు. పార్టీని ఓ ఉన్నతమైన లక్ష్యంతో, సంకల్పంతో ముందుకు తీసుకువెళ్తున్నాను. అలాంటి జనసేనలోకి ఎంతో అనుభవం ఉన్న రాజకీయ నాయకులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు రావడం ఆనందంగా ఉంది. ఆయనతో పలుమార్లు చర్చలు జరిపినప్పుడు పోలవరం నిర్మాణం, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు విషయంలో ఆయనకున్న విజన్ నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. అలాంటి వ్యక్తి మరోసారి జనసేన తరపున పార్లమెంటులో తన గళాన్ని బలంగా వినిపిస్తారని ఆశిస్తున్నాను.

**జగన్ అబద్ధాలకు అంతు లేదు**

రాష్ట్రం అంతా సిద్ధం... సిద్ధం అంటూ పోస్టర్లతో వైసీపీ హంగామా చేస్తోంది. దేనికి సిద్ధమో? ఎందుకు సిద్ధమో? ఎవరికి అంతుపట్టడం లేదు. జగన్ చెప్పేవన్ని అబద్ధాలే. ఆయన చెప్పినన్ని అబద్ధాలు బహుశా ఎవరు చెప్పి ఉండరు. సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, మద్యనిషేధం... ఇలా చెప్పుకుంటూపోతే జగన్ అబద్ధాల లిస్టుకు అంతు అనేది ఉండదు. లక్షల మందిని కూడగట్టి ప్రజలను ఇబ్బంది పెట్టి సభలు చేస్తున్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షలను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతూ సభలు పెడుతున్నారు. మేము కూడా ఎన్నికల సంగ్రామంలో దిగబోతున్నాం. రోజూ మీకు సవాల్ విసురుతాం. మీరు జవాబు చెప్పలేని ప్రశ్నలు సంధిస్తాం. మీరు సిద్ధంగా ఉంటే అంతులేని భయాన్ని ఇస్తాం. సిద్ధంగా ఉండండి. నేను కూడా అన్నిటికి సిద్ధమై రాజకీయాల్లోకి వచ్చాను. ఒక నిర్ణయం తీసుకున్నాను అంటే చావో రేవో తేల్చుకుంటాను. రాజకీయాల్లోకి రావడం వెనుక కూడా ఒక సత్యాన్ని ఆవిష్కరించడానికి వచ్చాను. అది సాధించేపోతాను. రాజకీయ పార్టీ అనేది ఒక బలమైన భావజాలంతో కూడిన పూసల దండ. ఆ దండలో బాలశౌరి గారి లాంటి ఒక మాణిక్యం వచ్చి చేరడం ఆనందం. రాజకీయ నాయకుడు ఎన్నికల కోసం, పదవుల కోసం ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు ఒక తరం కోసం ఆలోచిస్తాడు. నేను రెండో కోవకు చెందినవాడిని.




**పోటీ చేసే ప్రతి సీటూ గెలవాలి**

2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – తెలుగుదేశం పార్టీల బలమైన ప్రజా ప్రభుత్వం రాబోతోంది. విజయం తేలికగా కాదు. బలమైన పోరాటం అవసరం. శత్రువు ఎన్ని మోసాలతో అయినా మళ్లీ అధికారంలోకి రావడానికి పన్నాగాలు పన్నుతాడు. జగన్ మోసాలను జయించి విజయం సాధించాలి. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి అసెంబ్లీలో జనసేన బలమైన పాదముద్ర ఉంటుంది. నేను సైలెంటుగా ఉన్నాను... అంతా నిస్తేజంగా ఉందని జనసైనికులు, వీర మహిళలు అనుకోవద్దు. ప్రతి మౌనం వెనుక బలమైన వ్యూహం దాగి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేసే ప్రతి చోట కచ్చితంగా గెలుపు ఉండాలనే లక్ష్యంతోనే ప్రణాళికలు ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసిన దగ్గర గెలిచి తీరాల్సిందే. జగన్ దుర్మార్గం మళ్లీ వస్తే రాష్ట్రాన్ని రక్షించడం అసాధ్యం. ఐదేళ్లలోనే రాష్ట్రం పరిస్థితి ఇంత దిగజారిపోతే.. మరోసారి జగన్ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడండి. స్థానిక సంస్థల స్థాయి పదవులు నుంచి రాష్ట్ర స్థాయి పదవులు వరకు అందరికీ... శ్రమకు తగిన గుర్తింపు ఉంటుంది. ఎవరినీ మరిచిపోయేది లేదు. ఎవరికీ అన్యాయం జరగదు. పడిన ప్రతీ కష్టానికీ తగిన గౌరవం ఇచ్చే బాధ్యత నాది. మరోసారి దుర్మార్గ పాలన రానీయకుండా సమష్టిగా పనిచేసి ప్రజా పాలనకు పునాదులు వేద్దాం" అన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 05 ఫిబ్రవరి 2024

ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI MBBS, MD, DNB, FCD PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI MBBS, DGO, DNB GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
• Covid Home Quarantine Care
• Online Video Consultation
• For Appointments / Emergency
+91 720 720 0604 / 05
TIMINGS: Mon to Sat : 9am-2pm & 5pm-9pm Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072

# వైసీపీ విముక్త రాష్ట్రం లక్ష్యంగా రానున్న రెండు నెలలూ కష్టపడాలి



**వ్యాపారాల కోసం కొందరు ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలు విస్మరించారు**
**వారి స్వార్థం వల్లే విభజన సమయంలో రాష్ట్రానికి అన్యాయం**
**తెలుగువారు గర్వపడే విధంగా భవిష్యత్తులో పార్లమెంటులో జనసేన గళం వినిపిస్తుంది**
**జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: వైసీపీ విముక్త రాష్ట్రం లక్ష్యంగా ప్రతి జన సైనికుడు రానున్న రెండు నెలలూ కష్టపడాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కొంత మంది పార్లమెంటు సభ్యుల స్వార్థం వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని తెలిపారు. వారంతా తమ వ్యాపారాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు విస్మరించారన్నారు. విభజన చట్టంలో జరిగిన పొరపాట్ల కారణంగా రాష్ట్రం వెనకబడిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య జనసేన పార్టీ మాత్రమే రాష్ట్ర అభివృద్ధి కోసం నిలబడిందని తెలిపారు. ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి, ఆయన తనయుడు శ్రీ అనుదీప్ లు జనసేనలో చేరారు.

ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "జనసేన పార్టీలోకి శ్రీ బాలశౌరి గారి రాకను స్వాగతిస్తున్నాం. విభజన కారణంగా నష్టపోయిన మన రాష్ట్రానికి మేలు జరగాలి. ఎయిర్పోర్టులు, పోర్టులు రావాలి. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనా విధానానికి శ్రీ బాలశౌరి చేరిక పునాది కావాలి. విభజనతో నష్టపోయిన రాష్ట్ర ప్రజలకు న్యాయం చేసేందుకే శ్రీ పవన్ కళ్యాణ్ గారు కేంద్రంలో ఉన్న పెద్దలతో ఆరోగ్యకరమైన సంబంధ బాంధ్యవ్యాలు కొనసాగిస్తారు. జనసేన పార్టీ మొదటి నుంచి రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం నిలబడింది. మన హక్కులు సాధించుకోవడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కేంద్రంలో మనకి ఒక నాయకత్వం అవసరం. జనసేన తరఫున పార్లమెంటులో అడుగుపెట్టబోయే సభ్యులు ప్రతి తెలుగువారు గర్వపడే విధంగా నిలబడాలన్నదే శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆకాంక్ష. శ్రీ బాలశౌరి గారిని మొదట కలిసినప్పుడు కూడా ఒక పార్లమెంటు సభ్యుడిగా రాష్ట్రానికి ఎలా ఉపయోగపడాలి.. ప్రాజెక్టులు ఎలా తీసుకురావాలి.. విభజన హామీల్లో భాగంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించే చర్చించారు. పార్లమెంటులో మనం లేవనెత్తే అంశం ద్వారా రాష్ట్రానికి మేలు జరగాలని చెప్పారు. మన రాష్ట్ర ప్రజల కోసం, భవిష్యత్తు కోసం లోక్ సభలో జనసేన గళం వినిపించాలని కోరారు.

మనమంతా వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం కష్టపడుతున్నాం. దాని కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ప్రజల్లోకి వెళ్ళి విజయం సాధిద్దాం. రాబోయే రెండు నెలలు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి జనసేన నాయకత్వాన్ని బలపర్చాలి" అన్నారు.

**జగన్ అబద్ధాలు చెప్పను అని చెప్పడం పచ్చి అబద్ధం : శ్రీ వల్లభనేని బాలశౌరి గారు**




మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే... తాను అబద్ధాలు చెప్పనని పదే పదే ప్రజల దగ్గర చెబుతారు. నేను అబద్ధాలు చెప్పనని జగన్ చెప్పడమే పెద్ద అబద్ధం. ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు అమరావతే రాజధాని అని మా అందరితో ప్రెస్ మీట్లు పెట్టించి మరీ చెప్పించారు. అసెంబ్లీలో సైతం అమరావతికి ఆయన మద్దతు పలికారు. దీనికి వీడియో సాక్ష్యాలు కూడా ఉన్నాయి. అమరావతిలో ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. జగన్ మాట్లాడితే పైన దేవుడు ఉన్నాడు అంటారు... నాకు, శ్రీమతి షర్మిల, శ్రీమతి సునీత గారికి కూడా అదే దేవుడు ఉన్నాడని జగన్ గుర్తుంచుకోవాలి. బందరుకు పోర్టు తీసుకురావడం, మెడికల్ కాలేజ్ తీసుకురావడం, గుడివాడ రైల్వే గేట్ సమస్య పరిష్కరించడంలో నా వంతు కృషి చేశాను. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉందంటే చిన్న పనికి టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదు. సిద్ధం... సిద్ధం అంటూ రాష్ట్రవ్యాప్తంగా పోస్టర్లు వేశారు. జగన్ పారిపోవడానికి సిద్ధంగా ఉన్నారా? జన సైనికులు మిమ్మల్ని తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. జనసేన కుటుంబంలోకి రావడం ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు.

**భారీ ర్యాలీగా జనసేన కార్యాలయానికి**

జనసేన పార్టీలో చేరిక సందర్భంగా మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ బాలశౌరికి మద్దతుగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాయి. గుంటూరులోని శ్రీ బాలశౌరి నివాసం నుంచి వందలాది కార్లు, బైకులతో ర్యాలీగా తరలి వచ్చారు. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో శ్రీ బాలశౌరి చేరిక సందర్భంగా జనసేన శ్రేణులు ర్యాలీలు నిర్వహించాయి. అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

# అన్నం పెట్టే రైతు చనిపోతుంటే జగన్ మాట తప్పాడు






శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య ఆధ్వర్యంలో ముచ్చుఓలు పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. ముందుగా క్రేన్ ద్వారా బారీ గజమాలతో, పూల వర్షంతో, బాణాసంచాతో స్వాగతం పలికిన ప్రజలు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో కౌలు రైతులు చితికి పోతున్నారు, చనిపోయిన కౌలు రైతుకు ఎలాంటి సహకారం అందలేదని రైతులు తెలిపారు, పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులను పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో తప్పకుండా ఆదుకుంటామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, నాయకులు కవిత, వెంకట సుబ్బయ్య, భరత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్,



ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.







# కాళ్లు పగిలి, రక్తం కారుతున్నా జనసేన మహాపాదయాత్ర ఆపాలి అనిపించడం లేదు: బొర్రా





శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, జనాభిమానం చూస్తుంటే, కాళ్ళకు గాయమైన పాదయాత్ర ఆపాలి అనిపించడం లేదని జనసేన సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. కాళ్లకు కట్టులతోనే నకరికల్లు నుండి పాదయాత్ర ప్రారంభించారు. నేటికి 46 కిలోమీటర్లు చేరుకున్నామన్నారు. నాలుగవ రోజు పాదయాత్ర నకరికల్లు గ్రామంలోని కారంపూడి జంక్షన్ నుండి చల్లగుండ్ల, అడ్డరోడ్డు, విప్పర్ల, రెడ్డిపాలెం మీదుగా కుంకలగుంట గ్రామం ఉంటుందన్నారు. జనసేన-టిడిపి నాయకుల ఆత్మీయ స్వాగతం మర్చిపోలేని ఉన్నారు.వ్జనసేన క్యాడర్ ఉత్సాహం చూస్తుంటే గాయాలు ఉన్న విషయం కూడా అర్థం కావడం లేదన్నారు. కర్షిక కార్మిక చేతివృత్తుల వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి పాదయాత్ర ఉపయోగపడిందన్నారు. ఇదే ఉత్సాహంతో జనసేన క్యాడర్, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని చేసే రాజశ్యామల యాగాన్ని కూడా జయప్రదం చేయాలని కోరారు. పాదయాత్రలో జనసైనికులు, వీర మహిళలు జనసేన కార్యకర్తలు అభిమానులు ఆదరణ మరువ లేనిదన్నారు. ఈ పాదయాత్రలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, సత్తెనపల్లి మండలం షేక్ రఫీ, చిలకా పూర్ణ, గంజి నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివ, తోట రామాంజినేయులు, షేక్ కన్నా, సురేష్, ఏసుబాబు, రుద్రజడ ఆంజనేయులు, రుద్రజాడ బుల్లి అబ్బాయి, శేషు, పసుపులేటి వేంకటేశ్వర్లు, పోకల శ్రీను, షేక్ రఫీ, పసుపులేటి మురళి, నక్క వెంకటేశ్వర్లు, షేక్ మీరవలి, కొడమల శ్రీను, నామాల పుష్ప, గట్టు శ్రీదేవి, మెద్దెం మహాలక్ష్మి, అంకారావు, నాయకులు, వీరమహిళలు, తెలుగుదేశం పార్టీ, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024




# ఇమ్మడి కాశీనాథ్ పాదయాత్ర ముగింపు సభ



శతఘ్ని న్యూస్: పశ్చిమ ప్రకాశం ప్రజల జీవనాడి పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలని అలాగే నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలనే ఉద్దేశంతో తలపెట్టిన ఈ పాదయాత్ర 03/02/2024న వెలుగొండ ప్రాజెక్ట్ శిలా ఫలకం ఏర్పాటు చేసిన డ్యామ్ ప్రాంతంలో ఛలో వెలిగొండ పాదయాత్ర ముగింపు సభ నిర్వహించడం జరిగినది. ఈ సభలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టులోని రెండవ టన్నెల్ మొత్తం పూర్తి అయిందని వైసిపి పశ్చిమ ప్రాంత నేతలు ప్రకటించుకొని రేపోమాపో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చి జాతికి అంకితం చేస్తారని కేవలం రాబోయే ఎన్నికల్లో పశ్చిమ ప్రకాశ ప్రాంత ప్రజలను మరోసారి వంచించడానికి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మార్కాపురం నియోజకవర్గం నందు మార్కాపురం పట్టణం మరియు 4 మండలాల గ్రామాలలో పాదయాత్ర చేసి ప్రజలకు జరిగిన వాస్తవాలను అర్థంఅయ్యేలా తెలియజేశారు. అలాగే ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని వైసిపి పెద్దలు 12 లక్షలు నిర్వాసితులకు పరిహారం ఇస్తామని గత ప్రభుత్వం తెలియజేయగా మా వైసీపీ ప్రభుత్వం ఏర్పడితే 18 లక్షలు ఇస్తామని ఓట్లు వేయించుకొని నిర్వాసిత గ్రామ ప్రజలు అడిగితే తప్పించుకొని తిరుగుతున్నారు. మార్కాపురం జిల్లా చేస్తామని గతంలో మాయ మాటలు చెప్పి మరో సారి పశ్చిమ ప్రకాశ ప్రాంత ప్రజలను వంచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ మరియు ఎక్స్ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేనపార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ బెల్లంకొండ సాయిబాబు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి రాయపాటి అరుణ, సిపిఐ పార్టీ మార్కాపురం డివిజనల్ కార్యదర్శి అందే నాసరయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వేశపోగు సుదర్శన్, మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన మరియు తెలుగుదేశం పార్టీల జిల్లా కార్యదర్శిలు, జిల్లా సంయుక్త కార్యదర్శులు, మండల అధ్యక్షులు, వీర మహిళలు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు ముంపు గ్రామాల నిర్వాసితులు పాల్గొనడం జరిగింది.





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 05 ఫిబ్రవరి 2024

## జనసైనికుల సభ



శతఘ్ని న్యూస్: నెల్లూరు, ఇటీవల పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరిలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా నెల్లూరులో జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేస్తూ జనసైనికుల సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కిషోర్ గునుకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములపాటి అజయ్ మాట్లాడుతూ తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ అలాగే మొత్తం భారతదేశంలోనే ఒక పెద్ద కొరియోగ్రాఫర్ గా ఎదిగిన జానీ మాస్టర్ మన నెల్లూరు బిడ్డ అయినందుకు చాలా గర్వంగా ఉందని, ఇంత పెద్ద స్థాయికి ఎదిగిన జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి, ప్రజలకు సేవ చేయాలనే మంచి దృక్పథంతో జనసేన పార్టీలో చేయడం చాలా సంతోషంగా ఉందని చెబుతూ జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేసారు. అలాగే తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు అందరం సమిష్టిగా అధిష్టానం ఆదేశానుసారం, బూత్, పంచాయతి స్థాయి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్ళాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించేందుకు అందరూ కృషి చేసి జనసేన పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు. అనంతరం కిషోర్ గునుకుల మాట్లాడుతూ జానీ మాస్టర్ కి పవన్ కళ్యాణ్ తో సాన్నిహిత్యం ఈ రోజుది కాదని, పవన్ కళ్యాణ్ ప్రజా సేవ కోసం కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినప్పటి నుండి ఉందని, అలాగే పవన్ కళ్యాణ్ ఎలాగైతే చిన్నప్పటినుంచి సేవాగుణం కలిగి ఉన్నారో, జానీ మాస్టర్ కూడా అదే విధంగా ప్రజలకు సేవ చేయడం కోసం జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.





## పింద్రంగివలస రోడ్లను పరిశీలించిన బాబు పాలూరు



శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం: బాడంగి మండలం, పింద్రంగివలస గ్రామం రోడ్డు సమస్య మీద గ్రామస్తుల అర్జీ మేరకు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు ఆ గ్రామం వెళ్ళి పూర్తిగా పాడైపోయిన రోడ్డును పరిశీలించి, సంబంధిత ఆర్ & బి అధికారులుతో మాట్లాడటం కూడా జరిగింది. తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టాలని అధికారులను కోరడం కోరగా, మరో 10 రోజుల్లో మొదలుపెడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాడంగి మండల నాయకులు కొల్లి చైతన్య, రౌతు సురేష్, బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, ఎందవ సత్యనారాయణ, బొన్నాడ గణేష్, కనకల శ్యామ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మచిలీపట్టణంలో జనసేన భారీ ర్యాలీ



శతఘ్ని న్యూస్: మచిలీపట్నం, కాలే ఖాన్ పేట నాంచారమ్మ తల్లి గుడి దగ్గర నుండి జనసేన పార్టీ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన నాయకులు కొరియర్ శ్రీను, కొట్టే వెంకటరావు మరియు వాలిశెట్టి మల్లి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఆదివారం మచిలీపట్నం వైసిపి సీనియర్ నాయకులు మాదివాడ రాము మరియు వైసిపి 30వ వార్డు కార్పొరేటర్ కోసూరు నాంచారయ్య మరికొంతమంది అనుచరులు వైసిపి నుండి జనసేన పార్టీలో చేరుతున్నటువంటి సందర్భంగా సుమారు ఐదు కిలోమీటర్ల దూరం ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రి అవ్వాలని శ్రీరాజశ్యామల యాగం: బొర్రా




శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని, దానికోసమే చేజర్ల కపోతేశ్వర దేవస్థానంలో శ్రీశతకుండాత్మక మహారుద్ర, శతసహస్ర మహాచండీసహిత, శ్రీరాజశ్యామల యాగం చేస్తున్నానని సత్తెనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వటానికి ఏమి చేయడానికైనా సిద్ధమని బొర్రా అన్నారు. జనసేన మహా పాదయాత్రను ఏ విధంగా జయప్రదం చేశారో, అలానే శ్రీరాజశ్యామల యాగాన్ని కూడా జయప్రదం చేయాలని జనసేన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఐదు నుండి తొమ్మిదవ తారీఖు వరకు చేజర్ల కపోతేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజశేమల యాగం జరుగుతుందన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం




శతఘ్ని న్యూస్: అమలాపురం, ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి హైస్కూల్ నందు ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఒంటెద్దు అమృతవల్లి ఎం.డి.ఎస్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం జరిగిందిరు. విచ్చేసిన వారికి దంత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఒంటెద్దు వెంకయ్య నాయుడు, జనసేన నాయకులు మద్దింశెట్టి ప్రసాద్, నాగిరెడ్డి వీర్రాజు, అరిగెల నానాజీ, సలాది పట్టాభి, సలాది శివాజీ, సలాది శ్రీనివాస్, పోలిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024







## అతికారి దినేష్ సమక్షంలో జనసేనలో భారీ చేరికలు








శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లిలోని గ్రామ పెద్దలు చిన్నసుబ్బయ్య, కదిరయ్య, గురువయ్య, మహిళలు నాగలక్ష్మి, కదిరమ్మ, సుప్రజ, యువత వెంకటసుబ్బయ్య, సతీష్, గిరి, గంగాధర్, మరియు 75 కుటుంబాలు దాదాపు 250 మంది గ్రామస్తులు మరియు మహిళలు రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మొదట గ్రామస్తులు అందరూ అతికారి దినేష్ కి బ్యాండ్ బాజాలతో సాదర స్వాగతం పలికి శాలువ గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ భోజనం సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ ఈరోజు కోనరాజు పల్లె గ్రామస్తులంతా జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని ఇది వైసీపీ పార్టీ పతనానికి నాంది అని బడుగు బలహీన వర్గాలకు ఈ వైసీపీ చేసింది ఏమీ లేదు అని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి వారికి తీవ్ర అన్యాయం చేశారని మా ఎస్సీలు మా ఎస్టీలు మా బీసీలు అంటూ బస్సు యాత్రలు చేసిన ఈ వైసీపీ పెద్దలు దళితుల పైన పదివేల దాడులు చేసి అక్రమ కేసులు బనాయిచ్చి అనేకమంది దళిత సోదరులను హత్యలు చేయించి డోర్ డెలివరీ చేశారని ఇలాంటి అరాచక పాలన చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్ద దించే రోజుల దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈరోజు పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి జనసేన–టిడిపి పార్టీలను బలపరిచి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వీర మహిళ శ్రీమతి వరలక్ష్మి, జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిళ్ళ నాగార్జున, ఉపేంద్ర, మస్తాన్ రాయల్, నేతి వెంకటేష్, రత్నం, గుగ్గిల వెంకటేష్, సుబ్బయ్య, రమణ, సతీష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.







## ఇంటింటి కుళాయిల కోసం గ్రామ మహిళలతో ధర్నా చేసిన ఆగూరు మని

శతఘ్ని న్యూస్: పార్వతీపురం, నర్సిపురం గ్రామంలో కుమ్మర వీధి, తెలకల వీధి మరియు చాకలి వీధిలో ఇంటింటి కుళాయిలు వేయిస్తామని చెప్పి ఇంతవరకు ఎటువంటి కదలకలేదు. ఆదివారం ఈ మూడు వీధులకు చెందిన మహిళలు ముఖ్యంగా కుమ్మరి వీధి చెందిన మహిళలు పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు మని ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు ఆగూరు మని మాట్లాడుతూ ఈ సమస్యను వెంటనే నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే జోగారావు గారు ను కోరడం జరిగింది. ముఖ్యంగా కొన్ని వీధుల్లో జలజీవన్ పథకం ద్వారా ఇంటింటి కొళాయిలు వేస్తామని చెప్పి కొన్ని వీధుల్లో వేసి కొన్ని వీధుల్లో వేయడం మానేసిన అధికారులు కళ్ళు తెరవాలని కోరడం జరిగింది. ఇప్పటికైనా మహిళలు ఆగ్రహానికి గురికావద్దని మహిళల ఆగ్రహానికి గురైనట్లయితే ఎమ్మెల్యే జోగారావు గారికి బాగా తెలుసు అని చెప్పడం జరిగింది. అక్కడ కొంతమంది మహిళలు మాట్లాడుతూ వెంటనే మా సమస్య పరిష్కరించాలని లేనియెడల రోడ్డుపై బైఠాయించి రాస్తారోకా చేస్తామని చెప్పడం జరిగింది ఈ ఒక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాతా విశ్వేశ్వరరావు జనసేన వీర మహిళలు, నర్సిపురం గ్రామ మహిళలు పాల్గొనడం జరిగింది.



## జనసేన, టీడీపీ క్యాన్సర్ అవగాహనా సదస్సు

శతఘ్ని న్యూస్: తిరుపతి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం “సందర్భంగా తిరుపతిలో 7వ వార్డులో రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఆకేపాటి సుభాషిణి జె ఎస్ పి శ్రీమతి డా. స్వప్నప్రియ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ అంటే ఏమిటీ..?, క్యాన్సర్ ఎందుకు వస్తుంది?, ఏయే క్యాన్సర్లు ఎలా ఏర్పడతాయి?, క్యాన్సర్ లక్షణాలు ఏమిటీ?, క్యాన్సర్ని ఎలా అధిగమించాలి..?, క్యాన్సర్ పరీక్షలు ఎక్కడ చేయించుకోవాలి ..?, క్యాన్సర్ నిర్ధారణ ఐతే ఎలా ధైర్యంగా నిలబడాలి..?, మన లైఫ్ స్టయిల్ని ఏ విధంగా మార్చుకోవాలి!!, అవగాహన కల్పించండం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు బ్యాంకు శాంతమ్మ, జనసేన తిరుపతి ప్రధాన కార్యదర్శి దుర్గ, కార్యదర్శి చందన, 1వ వార్డు అధ్యక్షుడు వంశీ టీడీపీ 7వ డివిజన్ అధ్యక్షురాలు 7వ వార్డు మహిళలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024







## ఘనంగా మొగల్తూరు మండల జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభం






శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండల జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ మరియు పార్టీ సీనియర్ నాయకులు డా.చినిమిల్లి సత్యనారాయణ. మొగల్తూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లాటి గోపీకృష్ణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ పార్టీ పనులు మరింత చాకచక్యంగా చేసుకునేందుకు మండలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశాం అని తెలిపారు. అందరూ సమిష్టిగా కృషి చేసి జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, మాధంశెట్టి కోటేశ్వరరావు, నిప్పులేటి తారకరామారావు, దూది బాబు, ఇంజేటి దానం, ఘట్టెం శ్రీను, అయితం చిన్ని, బొక్కా చంటి, లక్కు బాబీ, ఉప్పులూరి రాంబాబు, మేడిధి బాబ్జి, పులపర్తి సూర్యనారాయణ, వనమాలి శ్రీను, అందే దొరబాబు, బందెల ఎలీషా, ముక్కు గిరి, పోలిశెట్టి నళిని, అందే కొండ, దాసరి కృష్ణాజి, గజ్జరపు మురళి, కొత్తపల్లి రాంబాబు, గుండాబత్తుల బాబీ, బొడ్డు త్రిమూర్తులు, తిరుమాని సామోరు, విల్లూరి వెంకటేశ్వరరావు మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.






## పవన్ కళ్యాణ్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష: నేరేళ్ళ సురేష్





శతఘ్ని న్యూస్: గుంటూరు, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసక, అరాచక పాలన నుంచి ప్రజల్ని విముక్తి చేయటమే ధ్యేయంగా జనసేన–టీడీపీ పొత్తు అంకురించిందని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఒక అసమర్ధుని చేతిలో చిక్కి శల్యమవుతున్న రాష్ట్రానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. జనంలోకి జనసేన, సమస్యలపై సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పదిహేనవ డివిజన్ అధ్యక్షుడు జగన్ నేతృత్వంలో డివిజన్లోని పలుప్రాంతాల్లో పర్యటించారు. తొలుత జనసేన పార్టీ జెండాను నేరేళ్ళ సురేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక, కార్పొరేటర్లు దాసరి లక్ష్మీ దుర్గ, యర్రంశెట్టి పద్మావతి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని నేరేళ్ళ సురేష్, స్థానిక వీరమహిళల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెరేళ్ల సురేష్ మాట్లాడుతూ జగన్ నిరంకుశ పాలనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు నెలకొన్నాయన్నారు. ఎవరిని కదిలించినా జగన్ రెడ్డి అసమర్ధ పాలనపై విరుచుకుపడుతున్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన అంతా బటన్ నొక్కే దగ్గరే ఆగిపోయిందని విమర్శించారు. వైసీపీ పాలనలో దగా పడని , మోసపోని వర్గం లేదని ధ్వజమెత్తారు. వైసీపీ దూరాగతాలను తట్టుకోలేని స్థితిలో ప్రజలున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డికి మళ్ళీ ఓటేందుకు వెయ్యాలో చెప్పే దమ్ము వైసీపీ నాయకులకి లేదన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తెలుసుకున్న నేతలు రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు భయపడుతున్నారన్నారు. పోటీకి భయపడి ఇప్పటికే పలువురు శాసనసభ్యులు, ఎంపీలు ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసి రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు అంటే వైసీపీ పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటేసి చారిత్రక తప్పు చేశాం అన్న అపరాధభావనలో ప్రజలున్నారన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రం నుంచి వైసీపీని తరిమేసేందుకు ప్రజలు సంసిద్ధులై ఉన్నారని నేరేళ్ళ సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు డివిజన్ అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీలో చేరారు. వారికి నేరేళ్ళ సురేష్, గాదె వెంకటేశ్వరరావులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, వీరమహిళ పాకనాటి రమాదేవి, కొల్లా పద్మావతి, బత్తుల భవాని, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు చింతా రాజు, సూరిశెట్టి ఉదయ్, జిల్లా, నగర కమిటీ సభ్యులు, పలు డివిజన్ అధ్యక్షులు, వీరమహిళలు, జనసైనికులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎవ్వరికి టికెట్ వచ్చినా గెలిపించే బాధ్యత మనపై ఉంది: నిమ్మల నిబ్రమ్



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం టీడీపీ నాయకులు నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ నియమించిన ముఖ్య సమావేశంలో పాలకొండ నియోజకవర్గ జనసేన–టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయుకులు పాలకొండ నియోజకవర్గం సమన్వయకర్త నిమ్మల నిబ్రమ్ మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గం అభివృద్ధి జరగాలి అంటే కచ్చితంగా పాలకొండ నియోజకవర్గంలో జనసేన–టీడీపీ పొత్తులో భాగంగా ఎవ్వరికి టికెట్ వచ్చినా గెలిపించే బాధ్యత మన నియోజకవర్గ ప్రజలు అందరిపైన ఎంతో ఉంది అని ఈ సందర్భంగా తెలియజేయ్యడం జరిగింది. ఈ రాష్ట్రములో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వం బలోపేతం కావాలి. ప్రజా పరిపాలన రావాలి అంటే జగన్ నియంతపాలనకి ముగింపు పలకాలని జనసేన–టీడీపీ పొత్తు విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారని నిబ్రమ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీడీపీ జనసేన మండల నాయుకులు పట్టణ నాయుకులు గ్రామ నాయుకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయాలి




శతఘ్ని న్యూస్: విజయనగరం, జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మయూరి కూడలిలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి దీక్ష చేపట్టడం జరిగింది. దీనికి జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గం సమన్వయకర్త మర్రాపు సురేష్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ ప్రాణాంతక రోగమని, దీని బారిన పడినవారు ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని వైద్యం చేయించుకున్నా, చివరకు ప్రాణాలు నిలుపుకోలేక పోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రోగులు విశాఖ వెళ్లి వైద్యం చేయిం చుకోలేక అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. విజయనగరంలో ప్రభుత్వమే క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభిస్తే, ఈ ప్రాంత ప్రజలతో పాటు శ్రీకాకుళం, ఒడిశా వాసులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన, గజపతినగరం నాయకులు పండు, బాలు, గౌరీ నాయడు, శ్రీను, మహేష్, ప్రశాంత్, జానీ, బద్రి, చిన్ని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024







## తంగెళ్ల ఆధ్వర్యంలో జనసేనలోకి చేరిన పలువురు మహిళలు

శతఘ్ని న్యూస్: పిఠాపురం: పలువురు మహిళలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలననుసరించి పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వారిని శనివారం జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పిఠాపురం పట్టణ కార్యాలయంలో జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలంలో ఉన్న ఉప్పాడ, అమరవిల్లి, కొత్తపల్లి, సుబ్బంపేట, రంగంపేట, పల్లిపేట వంటి ప్రాంతాలకు చెందిన మహిళలు తంగెళ్ళ సమక్షంలో చేరి వారి ఆనందాన్ని పంచుకున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మహిళలు పట్ల చూపే గౌరవం, ఆప్యాయత ఎంతగానో తమకు నచ్చిందని, అందువల్ల జనసేన పార్టీలో చేరినట్లు వారు చెప్పారు. నియోజవర్గంలో పార్టీ పట్ల రోజు రోజుకీ ప్రజా విశ్వాసం పెరుగుతుందని మహిళలు భారీగా జనసేనలో చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. పార్టీలో వీరమహిళలకు అధిక ప్రాధాన్యత, ప్రత్యేక స్థానం ఉంటుందని ఉదయ్ వారితో చెప్పారు. ఈ సందర్భంగా వారు పార్టీ అప్పగించిన పనిని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీ అవసరాలకు, ప్రజాహిత కార్యక్రమాలకు తాము స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేస్తామని తంగెళ్ళకు వారు బదులిచ్చారు. జనసేన పార్టీలో చేరిన వారిలో ఉమ్మిడి అమలేశ్వరి, దల్లి అపర్ణ, కేశం దుర్గ, చౌక్కా కొయ్యమ్మ, కొనమర్తి మార్త, అడ్డాల దుర్గ, పలివెల సరస్వతితో పాటు దొడ్డి దుర్గాప్రసాద్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పితాని సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం, రాష్ట్ర జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ సమక్షంలో విత్తనాల అర్జున్, కడలి రామకృష్ణ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం వడ్డిగూడెం గ్రామానికి చెందిన పాటి సతీష్ జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. వీరితో పాటు వడ్డిగూడెం గ్రామంలో బి.సి యువత సుమారు 50 మంది, అదేవిదంగా ముమ్మిడివరం నగర పంచాయితీ పల్లిపాలెం గ్రామానికి చెందిన జవ్వాది జానకి వారి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి పండు, దూడల స్వామి, కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యం(శేట్), పితాని రాజు పితాని శివ, బద్రి రమా సత్యనారాయణ, జక్కంపూడి కిరణ్, చింతలపూడి వెంకటేశ్వరరావు, పళ్ళ బుజ్జి, బొక్క శ్రీను, వనచర్ల బాలకృష్ణ, చింతలపూడి తాతాలు, నాయుడు, జైరాజ్, కొప్పిశెట్టి సురేష్, గుత్తుల సత్తిబాబు, కముజు సత్తిబాబు, దొంగ అప్పారావు, యిళ్ల రాంబాబు, కడలి నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన పితాని బాలకృష్ణ



శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం మండలం తానేలంక గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఇంటిదగ్గర కోరుకుంటున్నా గోదాసి సూర్యచంద్రరావుని, వడ్డిగూడెం గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న శీలం మూలస్వామిని, వడ్డిగూడెం గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పాటి సతీష్ తండ్రి పాటి వెంకట రమణ వరప్రసాద్ ని, రాజుపాలెంనకు చెందిన కంటికి సర్జరీ చేయించుకున్న వనచర్ల నాగుని జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి పండు,దూడల స్వామి,విత్తనాలు అర్జున్,కడలి రామకృష్ణ,కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యం(శేట్), పితాని రాజు పితాని శివ, బద్రి రమా సత్యనారాయణ, జక్కంపూడి కిరణ్, చింతలపూడి వెంకటేశ్వరరావు, పళ్ళ బుజ్జి, బొక్క శ్రీను, వనచర్ల బాలకృష్ణ, చింతలపూడి తాతాలు, నాయుడు, జైరాజ్, కొప్పిశెట్టి సురేష్, గుత్తుల సత్తిబాబు, కముజు సత్తిబాబు, తడాల ఈశ్వరరావు, వనచర్ల సాయి, దొంగ అప్పారావు, యిళ్ల రాంబాబు, కడలి నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలంలోని, పంట పాలెం పంచాయతీ, ఎం జి కాలనీలో జనసేన పార్టీ ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో నాసిన శ్రీనివాసులు, వీరబాబు సమక్షంలో 40 మంది గిరిజనులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మనుబోలు గణపతి మాట్లాడుతూ రాబోయే జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జనసేన కుటుంబంలోకి ఆహ్వానించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాసిన శ్రీను, వీరబాబుకి ధన్యవాదాలు తెలిపి మున్ముందు పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలాను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల ఉపాధ్యక్షుడు పోలూరు పెంచల నరసింహా, ప్రధాన కార్యదర్శి చినకంగారి కసుమూరు, తాండ్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రానికి పోలవరం జీవ నాడి ఐతే.. రైల్వే జోన్ ప్రాణ వాయువు

శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర: జనసేన ఉత్తరాంధ్ర సమన్వయకర్త లు నాగలక్ష్మి కిరణ్ ప్రసాద్, త్రివేణి ఆదివారం మీడియా ముఖంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి పోలవరం జీవ నాడి ఐతే.. రైల్వే జోన్ ప్రాణ వాయువు లాంటిది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ రావడం వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి మొదటి మెట్టు అని పేర్కొన్నారు. ఒక ప్రాంతం అభివృధి అవ్వాలి అంటే రవాణా వ్యవస్థలు బాగుండాలి. అందులో రైల్వే వ్యవస్థ మెరుగుగా ఉంటే అందరికీ ఉపయోగం ఉంటుంది. రైల్వే జోన్ వస్తే మన బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయి. వ్యవసాయ ఉత్పత్తులు రవాణా మరింత సులువు అవుతుంది. మన ప్రాంత రైల్వే నిర్ణయాలు మనమే తీసుకొవచ్చు. ఏటా 4వేల కోట్లు ఒక్క కార్గో తో ఆదాయం ఈస్తున్న ప్రాంతం విశాఖ. విశాఖ పేరు పెట్టిన రైల్ విశాఖలో ఉండదు. ఒకప్పుడు ఇక్కడ నుంచి బయలు దేరే రైలు ఇప్పుడు భువనేశ్వర్ నుంచి వస్తునాయి. ఈ ప్రాంత వాసులకు రిజర్వేషన్ టిక్కెట్లు దొరకవు. కనీసం ఇంటర్ కనెక్ట్ ప్యాసింజర్ రైళ్ల లేవు. వీటి అన్నింటికీ ఒకటే పరిష్కారం రైల్వే జోన్ ప్రక్రియ మొదలు కావడం. నాకు ఎంపిలు ఇస్తే భూగోళం తిప్పేస్తా అన్నారు సీఎం జగన్ మోహన్రెడ్డి.. 31 మంది రాజ్యసభ లోక్ సభ ఎంపి లను ఇస్తే ఏం చేశారు??. కనీసం జోన్ కోసం, కార్యాలయం కోసం 53 ఏకరాల స్థలం అడిగితే ఇవ్వలేదని రైల్వే మంత్రి స్వయంగా చెప్పారు. రుషికొండ ప్యాలస్ కి స్థలం ఉంది, ప్రతి జిల్లా లో వైసీపి పార్టీ కట్టుకోవడానికి స్థలం ఉంది. రైల్వే జోన్ కోసం ఇవ్వడానికి స్థలం లేదా.. నాల్గున్నార ఏళ్ళు పట్టిందా. కనీసం ఒక్క సారైనా ఢిల్లీ వెళ్లి నప్పుడు మీ తమ్ముడు అవినాష్ బెయిల్ కోసం కాకుండా రైల్వే జోన్ కోసమో, స్పెషల్ స్టేటస్ కోసమో అడగావా జగన్ మోహన్ రెడ్డి??. పార్లిమెంట్ సమావేశాల్లో వైసీపి మంత్రులు నోరు మెదపుతునారా??. ఎంత సేపు అప్పులు తేవడం, ప్రభుత్వ ఆస్తులు అమ్మడం తప్ప ఏం తెలుసు సీఎం గారు. రైల్వే జోన్ విభజన హామీ కేంద్రం నేరవెరుస్తుంది. మా జనసేన పార్టీ మా అధినాయకుడు అందుకు కృషి చేస్తున్నారు.. చేస్తారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024







## సూర్యారావు పేట గ్రామంలో జనం కోసం పవన్ -పవన్ కోసం మనం

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం: రూరల్ మండలం, సూర్యారావు పేట గ్రామం లైట్ హౌస్ ప్రాంతంలో జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఉమ్మడి కార్యాచరణలో భాగంగా సూర్యారావు పేట లైట్ హౌస్ ప్రాంత జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ, మరియు తెలుగుదేశం నాయకులు సీతయ్యాదొర, ఎజ్జల బాబ్జి. ఈ ప్రాంతంలోని ప్రజలు పంతం నానాజీకి వారి సమస్యలను తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని పంచాయతీ సిబ్బంది కాలువలు శుభ్రం చేయడం లేదని, మంచినీటి సమస్య అధికంగా ఉందని, త్రాగునీటి కోసం ప్రభుత్వం నిర్వహించే వాటర్ ప్లాంట్ వినియోగం లేదని, ఏ డి బి రోడ్ నుండీ పోర్ట్ కి వెళ్లే భారీ వాహనాల వల్ల రోడ్లు పాడయి పోయి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రతీ సంవత్సరం ధర్నాలు చేస్తే గానీ జీతాలు పెరగడం లేదని, మత్స్య కారులకి వేట సామాగ్రికి, పనులు చేసుకోవడానికి భవనం నిర్మించాలని, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి కాళీ చేయించి పట్టాలు ఇవ్వకుండా రోడ్డున పడ వేశారని, పరిశ్రమ వ్యర్థలవల్ల అనేక ఆరోగ్య సమస్యలు, అర్హులకు పట్టాలు, పింఛన్లు ఇవ్వలేదని ఇలా అనేక సమస్యలు తెలిపారు. త్వరలోనే జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రాబోతోందని మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు సింహాద్రి, శోభనబాబు, ఎల్లబోయిన రామకృష్ణ, గరికిన సురేష్, సోదే ముసలయ్య, మల్లె భాస్కర్, సురదా శ్రీను, తదితరులు, జనసేన యువత మరియు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ రెడ్డి అప్పల నాయుడు




శతఘ్ని న్యూస్: ఏలూరు: ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్కే పరిమితమైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పచ్చి అబద్దాలు ఆడుతూ ఎన్నికల శంఖారాన్ని పూరిస్తున్నామని రెడ్డి అప్పల నాయుడు మండి పడ్డారు. జగన్ రెడ్డి నువ్వు దేనికి సిద్ధం అని ప్రశ్నించారు. నీ తల్లి నీ చెల్లే నిన్ను లెక్క చేయట్లేదే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల్ని నువ్వు ఏ విధంగా ఉద్దరిస్తావని, అక్క చెల్లి అమ్మ అవ్వ అని అంటున్నావే సొంత తల్లిని చెల్లిని ఎందుకు గెంటేశావు..?? బాబాయిని మర్డర్ చేయించావు. కోడి కత్తి డ్రామా లాడి ప్రజల్ని మోసం చేసి ఐదు సంవత్సరాల నుంచి మొక్కుతున్న ఒక దళితుడి మీద కనీసం కనికరం లేకుండా చేస్తున్నావు. జైల్లో మగ్గుతున్న ఆ కోడికత్తి శ్రీను, నిన్ను గెలిపించుకోవడం కోసం నువ్వు ఆడిన డ్రామాల్లో భాగమైన ఆ కోడి కత్తి శీను మగ్గిపోవాల్సిందేనా.. రాష్ట్ర ప్రజానీకం ఇవన్నీ చూడటం లేదనుకుంటున్నావా?? ఈరోజు నువ్వు దేవుడి దయ ప్రజల ఆశీస్సులు అని అంటున్నావే 2019లో కూడా నీ మాటలు నమ్మిన ప్రజల్ని నట్టేట ముంచింది నువ్వు కాదా?? నువ్వు ఏదైనా మాట నిలబెట్టుకున్నావా?? సిపిఎస్ రద్దు చేశావా..?? మద్యపానం నిషేధం చేసావా?? ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి హౌసింగ్ లోన్లు ఇచ్చావా?? ఇల్లు కట్టించావా?? ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కార్పొరేషన్లను దోపిడీ చేసింది నువ్వు కాదా?? ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశావు. పంచాయితీ ఎలక్షన్ ని సైతం నిర్వీర్యం చేశావు. సర్పంచ్లతో భిక్షాటన చేయించావు.. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. నీ బహిరంగ సభ కోసం స్కూల్ లన్ని మూతపడ్డాయి. విద్యారంగాన్ని వైద్య రంగాన్ని నాశనం చేసిన చరిత్ర ఒక నీకే చెల్లిందని తీవ్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పై విరుచుకుపడ్డారు. నువ్వు రాష్ట్ర ప్రజా నీకానికి ఏ విధంగా మేలు చేశావు అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ గారిని మాట్లాడే అర్హత నీకు ఉందా?? రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది నువ్వు కాదా?? న్యాయ వ్యవస్థల్ని అసలే లెక్క చేయవు. చీకటి జీవోలను తెస్తావు. 89 మంది సలహాదారుల్ని పెట్టుకుని దాదాపు 680 కోట్లు వాళ్లకు జీతాలుగా ఇస్తున్నావు.. మీ పక్కన ఉన్న గూండాలే నీకు సలహాదారులు.. మీ పార్టీలో తిరుగుతున్న చెంచా గాళ్లే నీకు సలహాదారులు.. అన్ని రకాలుగా నేరాలను నువ్వు చేయిస్తున్నావు.. నీ సభలకి రావాలంటే బెదిరించి తీసుకొస్తున్నావు.. చివరికి నీ పులివెందుల సంస్కృతిని మా పశ్చిమగోదావరి జిల్లాలోనూ వ్యాపించేలా చేశావు. మీడియా ప్రతినిధులపై దాడులు చేయిస్తావా..?? మీ రౌడీ నాయకులను కూడా హెచ్చరిస్తున్నాను.. నీది కూడా ఒక మీడియా సంస్థ కదా.. నీ పెట్టుబడి కూడా మీడియా సంస్థల్లో ఉన్నవే గుర్తు పెట్టుకో.. ఈరోజు రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తూ ప్రజల్ని నట్టేట ముంచేది నువ్వు కాదా..?? రాష్ట్ర ప్రజానీకం కోసం యుద్ధం చేస్తున్న పవన్ కళ్యాణ్ గారి మీద అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదని, నువ్వు చేసేదంతా లూటీ కాదా..?? ఊసరవెల్లిలా మారి ప్రజా సంపదలను మింగేస్తున్నావు.. మాఫియా లాగా బండి పోటు దొంగలాగా రాష్ట్రంలో ఉన్న సంపదను దోచుకుంటూ, ప్రజా గొంతుకను నీకు పవన్ కళ్యాణ్ గారిపై మాట్లాడే అర్హత ఉందా..?? నీకు 175 కాదు కదా 15 సీట్లు వస్తే గొప్పే.. ఈరోజు రాష్ట్ర ప్రజానీకం ఆలోచన చేస్తుందనీ, నీకు గుండు కొట్టి నిన్ను ఇంటికి ఆ తర్వాత చంచల్గూడా జైలుకి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.. 50 నియోజకవర్గాన్ని తీసుకొచ్చి మీటింగ్లు పెట్టే నీవు అసలు నీ మీటింగ్ కి జనాలు వచ్చారా..?? పవన్ కళ్యాణ్ గారు స్వచ్ఛందంగా పిలిపిస్తే ఎక్కడ ఒక రూపాయి ఆశించకుండా జనాలు వస్తారు.. మందు బిర్యాని లేకుండా లక్షలాది మందే వచ్చే పరిస్థితి జనసేన పార్టీదని, ఒక ప్రజా నాయకుడిని పట్టుకొని నువ్వు బాక్సింగ్ పెట్టి నీ చెంచాల తోటి దానిమీద ఫైటింగ్ చేయించి బాక్సింగ్ చేయించి వాళ్లతోటి గుద్దించి ఆనందం పొందుతున్నావు.. అంత సరదాగా నీకు గనక ఉంటే నువ్వు పోలీసు వాళ్ళని పెట్టి ఎవరిని పెట్టకుండా ఒంటరిగా జనాల్లోకి వచ్చి చూడు..మా జన సైనికులు వస్తారు.. నువ్వు పోలీస్ ప్రొటెక్షన్ లేకుండా పర్దాలు లేకుండా బయటికి వచ్చే ధైర్యం నీకు ఉందా..?? నీవు దేరాలు తెరలు లేకుండా సమావేశాలు పెట్టు.. అప్పుడు నీకు తెలుస్తుందని నీకు నీ నోటి దూల నాయకులకు పాడి కట్టడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధిగా హెచ్చరిస్తున్నానని అన్నారు.. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, 2 టౌన్ మహిళ కార్యదర్శి తుమ్మపాల ఉమాదుర్గ, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, బొద్దపు గోవింద తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయాలి

శతఘ్ని న్యూస్: విజయనగరం: జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఆదివారం మయూరి కూడలిలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ దీక్ష చేపట్టారు. దీనికి జనసేన నేత గురాన అయ్యలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ క్యాన్సర్ ప్రాణాంతక రోగమని, దీని బారిన పడినవారు ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని వైద్యం చేయించుకున్నా, చివరకు ప్రాణాలు నిలుపుకోలేక పోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రోగులు విశాఖ వెళ్లి వైద్యం చేయించుకోలేక అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. విజయనగరంలో ప్రభుత్వమే క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభిస్తే, ఈ ప్రాంత ప్రజలతో పాటు శ్రీకాకుళం, ఒడిశా వాసులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024


## జనసేన పార్టీలో చేరిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ ఆధ్యర్యంలో రాజానగరం నియోజకవర్గం (దివాన్ చెరువు గ్రామంలో శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన 30 కుటుంబాలు జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. జనంలో జనసేన పట్ల నమ్మకం. బత్తుల బలరామకృష్ణ నాయకత్వమంటే విశ్వాసం రోజురోజుకీ పెరుగుతుందనడానికి ఇదే గొప్ప ఉదాహరణ. కులప్రస్తావన లేని రాజకీయం జనసేన మాత్రమే చేయగలదు. అనే అంశాన్ని జనం ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. బత్తుల బలరామకృష్ణ గారి నాయకత్వంలో భవిష్యత్తు బంగారంలా మారుతుందనే ధృడనమ్మకం జనాన్ని వందలు, వేలుగా జనసేన పార్టీ వైపు మరలిస్తోంది. పార్టీలో జాయిన్ అయిన వారిలో వంగర బాబూరావు, బొమ్మకంటి శ్రీనివాసు, నక్క బుజ్జి, సామోజు అప్పలాచారి, బొమ్మకంటి పెద్ద వీరబాబు, బొమ్మకంటి చిన్న వీరబాబు, అగర్తి సత్యనారాయణ, వాసాబత్తుల నానాజి, సామోజు లక్ష్మణరావు, వీరమల్లు రాజు, గౌరిపట్టపు అన్నవరం, గౌరిపట్టపు బ్రహ్మం, కొమ్మోజు పూర్ణ, ద్వారపూడి రాజు, ఆవుపాటి ఈశ్వరరావు, ఆవుపాటి సూర్యనారాయణ, వెర్లిపూడి శ్రీను, బలగం రాంబాబు, రాయపాటి మణికంఠ, మత్తుర్తి ఆదినారాయాణ, మత్తుర్తి శ్రీను, పట్నాల దుర్గారావు (సూర్యారావు పేట), నక్కా గోపిచంద్, చంటి సెల్ షాపు పూట్ట చంటి, శ్రీను సెల్ షాపు పూట్ట శ్రీను, పూట్ట కృష్ణ, కామిజె బలరాజు మరియు ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## క్రైస్తవ ప్రార్ధనా కూడికలో పాల్గొన్న బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: మత ప్రమేయం లేని మత సమానత్వాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగబద్ధంగా లౌకికత్వాన్ని పాటించే పార్టీ జనసేన పార్టీ పార్టీ సిద్ధాంతాలను ఆదర్శాలను ఎన్నికల సమరానికి అడుగులు వేస్తున్న మన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ ఆదివారం రాజానగరం గ్రామంలో క్రైస్తవ మందిరమైన యేసు బేపేస్త ఆశ్రయపురం నందు క్రైస్తవ సోదరులను కలిసి ప్రార్ధనా కూడికలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ రజక సంఘం బల్లల పూజలు



శతఘ్ని న్యూస్: డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, ఆదుర్రు గ్రామంలో సీతారామ రజక సంఘం బల్లల పూజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ బోర్రపాలేపు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు బిజేపి జిల్లా కార్యదర్శి పసుపులేటి మహాలక్ష్మి రావు, బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి మామిడి కుదురు మండల రజక సంఘం అధ్యక్షులు కోటిపల్లి సాయిబాబు, జనసేన పార్టీ మామిడికుదురు మండల కార్యదర్శి కాట్రేనిపాడు నాగేంద్ర, ఆదూరు రజక సంఘం ప్రెసిడెంట్ ఆదుర్తి జానకిరామయ్య, కోటిపల్లి శ్రీనివాస్, రామేశ్వరం సుబ్రహ్మణ్యం, కందివలస అప్పారావు, మొగలికుదురు వీర రాఘవులు, ఆదుర్రు కొండయ్య, ఆదుర్రు నరసింహమూర్తి, తెల్లాకుల శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## గద్దె రామ మోహన్ రావు ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ




శతఘ్ని న్యూస్: విజయవాడ ఈస్ట్: గురు నానక్ కాలనీ ఎన్ఏసీ కళ్యాణ మండపంలో తానా (తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా) ఫౌండేషన్ ట్రస్టీ పుట్టగుంట సురేష్ సహకారంతో తెలుగుదేశం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ మోహన్ రావు ఆధ్వర్యంలో 100 కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంటు ఇంచార్జ్ కేశినేని చిన్ని మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం జనసేన-తెలుగుదేశం పార్టీల డివిజన్ అధ్యక్షులు, నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తిన లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: అనంతపురం, డీఎస్సీ అభ్యర్థుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు పెట్టడాన్ని తీవ్రంగా జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి గారు మా ప్రభుత్వము అధికారంలోకి రాగానే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాల 10 నెలలు అవుతున్నప్పటికీ మెగా డీఎస్సీ ఇవ్వకపోగా? కంటి తుడుపు చర్యగా ఎన్నికల ముందర హడావుడిగా కేవలం 6100 పోస్ట్ కు నోటిఫికేషన్ ఇచ్చి డీఎస్సీ అభ్యర్థులందరినీ నిరాశకు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా తెచ్చిన జీవో 117 తక్షణమే రద్దు చేయాలి. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది డీఎస్సీ విద్యార్థులు నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియక ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటున్నారు. నిరుద్యోగ డీఎస్సీ విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాల్సిందిగా జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల ముందర ఇచ్చిన హామీలలో 99% నెరవేర్చించినాను అంటున్నారు? ఈ హామీలన్నీ 99% లో ఉన్నాయా? లేదంటే మిగిలిన 1% లో ఉన్నాయా?, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్నటువంటి ఖాళీలు ఎప్పుడు పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు?, ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తాను అన్నారు ఇచ్చారా?, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తాను అన్నారు చేశారా?, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించారా?, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ఇంకెప్పుడు పరిష్కరిస్తారు?, మద్యపాన నిషేధం అంటివి ఏమైంది?, ఇలాంటి సమస్యలు ఇంకెన్నో ఉన్నాయి ఇవన్నీ 1% లోనే ఉన్నాయా? అంటూ అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 8వ డివిజన్ రాణి నగర్ నందు 21వరోజు మహిళలతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలతో మమేకమై మాట్లాడుతూ జగన్ మాయమాటలు నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని కనుక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అన్నిరంగాలు పురోగమించాలంటే జనసేన టీడీపీ ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యమవుతుందని జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని నిలిపాడని యువతకు ఉద్యోగాలు కూడా లేవని కనుక ప్రతి ఒక్కరూ జనసేన టీడీపీ పార్టీలకే ఓటు వేయాలని కోరుతూ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోని ముఖ్యంశాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు 20లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను వివరిస్తూ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని వీటితో పాటు స్థానిక డివిజన్ లో మంచినీటి సరఫర, వీధిదీపాలు, మురుగుకాలువలు రహదారులు సరిగా లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024




## కంటేపల్లిలో జనసేనలో చేరిన 30 కుటుంబాలు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం: సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం కంటేపల్లి గ్రామంలో ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఆస్తోటి రవి సమక్షంలో 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీకి సేవలందిస్తున్న అస్తోటి రవి ద్వారా 30 కుటుంబాలు జనసేన కండువా కప్పుకొని పార్టీలోకి రావడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాల నుంచి ఈ అవినీతి పరిపాలన నుంచి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలని కాపాడుకోవడం కోసం ఈరోజు యువత అందరూ కూడా మార్పు కోసం జనసేన వైపు అడుగులు ముందుకు వేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ కుటుంబాలకి జనసేన పార్టీ ఎప్పుడూ కూడా అండగా ఉంటుంది. అదేవిధంగా ఈ సర్వేపల్లి నియోజకవర్గంలో రేపు జరగబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం కలిసి ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జనసేన తెలుగుదేశం దెబ్బ వైసీపీకి అబ్బా అనిపించే విధంగా మార్పులు తీసుకొస్తాం. తదనంతరం సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో కూడా ఉమ్మడిగా అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో చూపిస్తాం. కూని రత్నం ఆయన అనుచరులు కూరపాటి ఏడుకొండలు, గొల్లమూరి వినోద్ మరియు జనసేన నాయకులు మద్దెల నాగరాజు, నాము వెంకయ్య, గంప నరసయ్య, మిద్ది ధనుంజయ, నాము మని, గంపా చంద్రశేఖర్, మాలపాటి పవన్, మద్దెల భాను ప్రకాష్, దాసరి సురేంద్ర, కూరపాటి ప్రేమ్ కుమార్, ఆస్తోటి బాలాజీ, అల్లాడి వెంకటేష్, గంప పెంచలయ్య, కూనీ కార్తిక్, నాము చంద్రశేఖర్, దాసరి అశోక్, మట్టి గుంట బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## పెత్తందారి ప్రభుత్వంపై నిరసనకి జనసేన మద్దతు



శతఘ్ని న్యూస్: మదనపల్లె: సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాస్ వ్యవస్థాపకులు పీటీఎమ్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న సామాజిక సత్యాగ్రహం పేదల భవిష్యత్తుకి పెత్తందారి ప్రభుత్వంపై నిరసనకి జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సమాజం పట్ల, ప్రజల పట్ల ఒక బాధ్యత కలిగిన వ్యక్తి పిటిఏం శివ ప్రసాద్ అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం సమాజంలో అన్ని వర్గాల వారికి అన్యాయం చేసిందని ముఖ్యంగా దళితులకి, ఉపాధ్యాయులకి, నిరుద్యోగులకి, మహిళలకి, రైతంగానికి మోసం చేసిందని, కనీసం చివరి బడ్జెట్ లో అయిన మద్యపానం నిషేధం, నిరుద్యోగులకి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపు వారికీ న్యాయం చేయాలని అన్నారు. ఈ విధంగా అన్ని నియోజకవర్గలలో అన్ని పార్టీలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, తాళ్ల గిరి, రూరల్ మండలం ఉపాధ్యక్షులు చంద్రశేఖర, ఐటీ విభాగ నాయకులు లక్ష్మి నారాయణ, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, సెక్రటరీ జనార్దన్, విజయ్ కుమార్, గంగులప్ప, నరేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## జనసేన కావలి పార్టీ ఆఫీస్ ను సందర్శించిన కూసంపూడి శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాస్ జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభం కాబోతున్న కావలి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ సందర్శించిన సంధర్భగా వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించిన కావలి జనసేన నాయకులు తదుపరి భోజన ఏర్పాట్లు చేశారు. శ్రీనివాస్, నాగబాబు మరియు జయప్రకాష్నారాయణ గారికి కూడా అత్యంత ఆప్తులు మరియు లోకసత్తా పార్టీలో కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూకట్పల్లి నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా కూడా పోటీ చేసిన వ్యక్తి. వీరు మాట్లాడుతూ పార్టీ ఆఫీస్ అన్ని విధాలా ఎంతో బాగుంది అని త్వరలో జరగబోయే వారాహి యాత్రలో పార్టీ అధ్యక్షులు గారు కూడా ఈ పార్టీ ఆఫీస్ ను సందరించే అవకాశం ఉన్నది అని చెప్పారు. పార్టీ ఆఫీస్ ఓపెనింగ్ ఘనంగా నివహించుకుందాము అని ఇంఛార్జి అళహరి సుధాకర్ గారూ నాకు అత్యంత ఆప్తులు అని మీరు అందరూ కళ్యాణ్ గారు నియమించిన ఇంఛార్జి & సమన్వయకర్త సుధాకర్ కు నాయకుల అండదండలను అందిస్తూ, రాబోయే రోజుల్లో కాబోయే సీఎంగా పవన్ కళ్యాణ్ గారిని చేసుకుందాము అన్నారు. అతి త్వరలో మీ నియోజకవర్గం వారికి కళ్యాణ్ గారు మంగళగిరి పార్టీ ఆఫీస్ లో కలుస్తారని జనసేన– టీడీపీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గం కు పార్టీ తరుపున సుధాకర్ గారికి మీకు ఎప్పుడు అండదండలు ఉంటాయని నన్ను, నాతో పాటు వచ్చిన వారిని ఆదరించిన ప్రతీ ఒక్కరికీ ముఖ్యంగా సుధీర్, రుషికేశ్, శ్రీనాథ్, కృష్ణయ్య తదితర నాయకులకు ధన్యవాలు తెలిపారు. ఈ కార్యక్రమములో కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, రాయలసీమ జోన్ 1 కమిటీ సభ్యులు ఆలా శ్రీనాథ్, కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమల శెట్టి సుధీర్, బెల్లంకొండ మస్తాన్, ఆగస్టీన్, గుంటపల్లి కిష్టయ్య, మంద శీను, పాణి, మనోజ్, నవీన్, మంగళగిరి శీను తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ సిటిలో మేము సిద్ధం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 27వ డివిజన్ దూదిమిల్లు ప్రాంతంలో వాసంసెట్టి శ్రీను ఆధ్వర్యంలో గ్రీన్ టాక్స్ పేరుతో దారుణ దోపిడీ చేస్తున్న వై.సి.పి ప్రభుత్వాన్ని తరిమి వెయ్యడానికి మేము సిద్ధం అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ మాట్లాడుతూ సిద్ధం అనే పేరుతో అధికార దుర్వినియోగం చేసి సభలను నిర్వహించడం తప్ప మరేమీ జగన్మోహన్ రెడ్డి సభలలో ప్రత్యేకత కనపడటంలేదన్నారు. తాను లేకపోతే నేడు ఇస్తున్న ప్రభుత్వ పథక ప్రయోజనాలు ఆగిపోతాయనీ అందుకే తనని నెగ్గించాలని ప్రజలను బతిమిలాడుతున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం చందాన ఒకపక్క నుండి భారీగా పన్నులు వేసి పేద ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తూ వాటిలో కొంత భాగాన్ని నగదు ఇస్తున్నట్టు బటన్ నొక్కడం మీద స్వేతపత్రాన్ని ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. గ్రీన్ టాక్స్ పేరుతో భారీగా దోపిడీ చేస్తూ లారీలు, ఆటోలపై పిండేస్తూ ఆ రంగాన్ని చంపేయడం నిజం కాదా అని ప్రశ్నిస్తూ, అందుకే నేడు ఈముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి మేము సిద్ధం అని ప్రజలు అంటున్నారని త్వరలో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రజాసంక్షేమ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సాధనాల లోవరాజు, వెంకటరమణ, పంతాడి రాంకుమార్, కిషోర్, జానీ, రామారావు, జీవంకుమార్, ఆనంద్ కుమార్, కామిరెడ్డి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024







## మౌలిక వసతుల కల్పనలో వైసిపి ప్రభుత్వం విఫలం: కోన తాతారావు



శతఘ్ని న్యూస్: గాజువాక, జనం వద్దకు జనసేన అనే నినాదంతో గాజువాక నియోజకవర్గంలో పిఏసి సభ్యులు, నియోజకవర్గం ఇంచార్జి కోన తాతారావు ఆధ్వర్యంలో సాగుతున్న పాదయాత్ర ఆదివారం 70వ వార్డులో డ్రైవర్స్ కాలని, ఎల్.బి.ఎస్, దశమికొండ కాలని, శ్రీనివాస్ నగర్, ఎర్రగడ్డ కాలని, టివిఎన్ కాలని తదితర ప్రాంతాల్లో జరిగింది. 70వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు లంకల మురళీ దేవి సారధ్యంలో భారీ సంఖ్యలో హాజరైన మహిళలు, జనసైనికులు, పార్టీ శ్రేణులతో పాదయాత్ర కొనసాగింది. ఎక్కడ చుసినా పాడైన రోడ్లు, త్రాగునీరు కొరత, వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు, వైసిపి ప్రభుత్వం భారీగా పెంచిన ఇంటి పన్నులు,విద్యుత్ చార్జీలు కట్టలేక ప్రజలు సతమతమవుతున్నారని, ఉపాధిలేక నిరుద్యోగంతో యువత భవిష్యత్తు నిర్వీర్యం అయ్యిందని, దారి పొడవనా సమస్యలపై నియోజకవర్గం ఇంచార్జి కోన తాతారావుకు వినతలిచ్చిన ప్రజలు. వైసిపి ప్రభుత్వానికి గుడ్ బై చెప్పాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని, జనసేన, టిడిపి ల సారథ్యంలో ప్రభుత్వం రావాలనే ఆశతో ప్రజలు ఎదురు చూస్తున్నా తరుణంలో త్వరలో వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఆదరించాలని తాతారావు ప్రజలను కోరడం జరిగింది. ప్రజలు ఆదరిస్తే జవాబుదారి తనంతో సమస్యలు పరిష్కారం చేస్తామని, కొత్త పరిశ్రమలు తేవటం ద్వారా నిరుద్యోగంతో అల్లాడుతున్న యువతను ఆదుకుంటామని కోన తాతారావు అన్నారు. అన్నివేళలా ప్రజల మధ్యనే ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ పాదయాత్రలో పార్టీ నాయుకులు గడసాల అప్పారావు, దల్లి గోవింద రెడ్డి, తిప్పల రమణారెడ్డి, స్థానిక నాయుకులు కురిటి సూరిబాబు, తుంపాల చిరంజీవి, కర్రి శ్రీకాంత్, వార్డుల అధ్యక్షులు చైతన్య, కనకారావు, సోమశేఖర్, సంద్రాన భాస్కర్, మాక షాలిని, పోల రౌతు వెంకట రమణ, గంధం వెంకటరావు, బలిరెడ్డి నాగేశ్వరావు, దుల్ల రామునాయుడు, పత్తి రామలక్ష్మి, బద్ది కనక దుర్గ, పల్లా కనకరాజు, రౌతు గోవింద్, మాకా షాలిని, లంక లత, జ్యోతి రెడ్డి, కొల్లి శివాజీ, గళ్ళ ఈశ్వర్ సాయి, కోలా ప్రసాద్, సురేష్, నవీన్, సాడె రామారావు, రౌతు భాస్కర్, మేడిశెట్టి విజయ్, చందక చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం: జీలుగుమిల్లి మండలం, తబిసివారిగూడెం గ్రామంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి సుమారు 60 కుటుంబాలు పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు సమక్షంలో పార్టీ కండువా అందుకున్నారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి స్వాగతం చెబుతూ గ్రామానికి రోడ్డు ఎంతో అవసరం అని, యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రైతులు గిట్టుబాటు ధర రావాలన్నా, మనతోపాటు అందరూ అభివృద్ధి చెందాలన్నా జనసేన టిడిపి పార్టీలు అధికారంలోకి రావడం చాలా అవసరమని, ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే నియోజకవర్గ, మండల, గ్రామ సమస్యలు పట్టించుకోకపోవడం మన గిరిజనులు 30 ఏళ్లు వెనక్కి పడిపోయిందని, అభివృద్ధి లేదని, జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థికి ఓటు వేసి మన అభివృద్ధికి మనమే బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కర్రిపోతుల రాజకుమార్, మండల కార్యదర్శి సతీష్ రెడ్డి, చందు, జానకిరామ్, వీరమహిళ హిమబిందు, కాకా వెంకటేశ్వరావు వగ్గెల ప్రసాద్, కూరం పరమేశ్వరావు, లీలావతి, పూసం చంటమ్మా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నటేకూరులో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గం: కల్లూరు మండలం, చిన్నటేకూరు గ్రామంలో జనసేన పార్టీ వై.బజారి, హుస్సేన్ పవర్, జి. శివ, ఎన్న శివ, బి మాధవయ్య, కె మద్దిలేటి, ఎస్ నబి సాబ్, టి చిన్న వారి మిత్రబృందం ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జండా ఆవిష్కరించిన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ సురేష్ బాబు చింత టీడీపీ పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ & మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార విభాగ కార్యదర్శి శ్రీ తెలుగు గోవిందరాజు, రాయలసీమ ప్రాంతీయ వీర మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి హసీనా బేగం, కోడుమూరు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ రాంబాబు, బి సుధాకర్ సతీష్, జనసేన పార్టీ వీరమహిళలు పల్లవి, గంగావతి మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జన శ్రేణులు పాల్గొన్నారు.



## పూల దుర్గయ్యకు నివాళులర్పించిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: చిత్తూర్: తెలుగుదేశం సీనియర్ నాయకుడైన పూల దుర్గయ్యకు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం మండల ఉపాధ్యక్షులు ఈరుగట్టి శీను, మండల కార్యదర్శి రెడ్డప్ప మండల యువ నాయకులు వినయ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన జనసైనికులు మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు.


## నల్లి మోహన్ ని మర్యాదపూర్వంగా కలిసిన రాజేశ్వరరావు బొంతు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం వి వి మెరక గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు మాస్టర్ నల్లి మోహన్ ని మర్యాదపూర్వంగా కలిసిన జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024


## పలాయనం చిత్తగించడానికి సిద్ధంగా ఉండు జగన్మోహన్ రెడ్డి!



శతఘ్ని న్యూస్: ధర్మవరం: రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదివారం తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మధుసూదన్ రెడ్డి మీడియా ముఖంగా మాట్లాడుతూ శనివారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దెందులూరు సభలో పవన్ కళ్యాణ్ గురించి చంద్రబాబు నాయుడు గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ముందు తను ఉత్తర ప్రగల్భాలు మాని పలాయనం చిత్తగించడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలు బుద్ధి చెప్పే సమయం చాలా దగ్గర పడిందని అలాగే రెండు టీ గ్లాసులు పంపిస్తాం ఆ గ్లాసుల్లో టీ తాగి ఉపశమనం కలిగించుకోవాలని, టీ గ్లాస్ తోనే వచ్చి మీ ఓట్లను కొల్లగొట్టి మీ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వై.వి కృష్ణారెడ్డి మీరంతా దుష్ట చతుష్టయమని మీకు ప్రజలు 2 నెలల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## పుంగనూరు మండలంలో “ఇంటి ఇంటికి మీ చల్లా రామచంద్రా రెడ్డి” కార్యక్రమం



శతఘ్ని న్యూస్: పుంగనూరు నియోజకవర్గం: పుంగనూరు మండలం, పుంగనూరు టౌన్ హనుమంతురాయ దీన్ని, బి డి కాలని, ప్రకాశం కాలనిలో తెలుగుదేశం నియోజక ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ కార్యక్రమంలో జనాసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ సీవీ గంగాధర్ (చిన్నా రాయల్) నియోజకవర్గ ఎస్ సి సీనియర్ నాయకులు కేవీ రమణ, బాబు రెడ్డి, మైనారిటీ నియోజక వర్గ అధ్యక్షులు కలేషా, పుంగనురు రూరల్ అధ్యక్షులు పాముల హరి, రూరల్ నాయకుల, లోకేష్, సదుం అధ్యక్షులు నాగభూషణం (నగతేజ) జనసేన పార్టీ నాయకులు మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో “ప్రజల్లోకి జనసేన”



శతఘ్ని న్యూస్: రంపచోడవరం: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని బలోపేతం చేసే విధంగా “ప్రజల్లోకి జనసేన” పేరుతో జనంలోకి వెళ్లేవిధంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ.. జనసేన పార్టీని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిజాయితీని ప్రజలు నమ్ముతున్నారని పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడానికి ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఈ కొద్ది కాలమే కీలకమని, జనసేన నాయకులు, జనసైనికులు మండల నాయకత్వానికి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని, ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. 8వ తారీఖు నుండి పంచాయతీల వారీగా ప్రజలను కలుస్తామని పార్టీలో చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కెచ్చల పోసిరెడ్డి, ముంజపు శ్రీరామ్, మండల యూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్, రేవు దుర్గాప్రసాద్, ముంజపు సాయి, పట్టి వెంకట రత్నం, సాగర్ పాల్గొన్నారు.

## బెంతో ఒరియా రిలే నిరాహార దీక్షకు నర్తు రామారావు సంఘీభావం




శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం: కవిటి కేంద్రంలో నిర్వహించిన బెంతో ఒరియా నిరహార దీక్షలో రాజుపురం గ్రామస్తులు, మహిళలు, కులపెద్ద దొండ్య లోకునాథ్ పాల్గొన్నారు. శనివారం బెంతో ఒరియా రిలే నిరాహార దీక్ష శిబిరంను సందర్శించి సంఘీభావం తెలియజేసిన సందర్భంలో నర్తు రామారావు మాట్లాడుతూ.. ఇచ్ఛాపురం నియోజక వర్గంలో గల సుమారు 79 కులాలకు ప్రభుత్వ పథకాలు అంది అన్ని విధాల న్యాయం జరిగిందని, కేవలం బెంతో ఒరియా సమస్యకు పరిష్కారం జరగక పోవడం బాధాకరం అని అన్నారు. పరిక్షరం కోసం నా వంతు పాటు పడతానని, గతంలో రాజేషేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో కూడా ఈ విషయం దృష్టిలో ఉందని దురదృష్ట వశాత్తూ ఆయన స్వర్గీయులు ఐనారని అలా పెండింగ్లో ఉండిపోయిందని స్వష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి గారు అప్పట్లో 12కులాలను బీసీఏలో చేర్చి న్యాయం చేశారని అన్నారు. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి స్వయంగా మాణిక్యపురం గ్రామంలో పరిక్షారిస్తానని మాటిచ్చారు. మాట ఇస్తే త్వరలో నెరవేర్చుతారని ఆశ వ్యక్తం చేశారు. శ్రీకాకుళం శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, నర్తు ప్రేమ్, సోంపేట జెడ్పీటీసీ తడక జోగారావు, కంచిలి జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణా రావు, కవిటి ఎంపీటీసీ 1పూడి నీలాచలం తదితరులు పాల్గొన్నారు.

## పోలి పంచాయతీలో “జనంలో జనసేన”



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం: పోలి పంచాయితీలో “జనంలో జనసేన” కార్యక్రమంలో బాగంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మరియు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు “గాజు గ్లాస్”ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలి జనసేన నాయకులు కిచ్చగారి శివయ్య, క్రిష్ణంరాజు, విశ్వనాథ రెడ్డి, జనార్ధన్, వెంకటసుబ్బయ్య, ఆకుల మారయ్య, సొల్లేటి వెంకటసుబ్బయ్య, సాయి, పెంచలయ్య, అనూష పెంచలయ్య, రమణ, రెడ్డయ్య, శ్రీను, మురళి. రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టినరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పత్తి నారాయణ, రాందాసు రామచంద్ర, భీమినేని రమేష్, కట్టారు బాబు, చల్లా మధు, పత్తి నారాయణ, మౌల, రఫీ, కె.ఆర్, కడవకూటి సుధాకర్, నాని, కోలాటం హరికృష్ణ, తాళ్లపాక శంకరయ్య, అబ్బిగారి గోపాల్, గాజుల మల్లి ఖార్జున, ముత్యాల చలపతి, పూల మురళి, అరిగెల ప్రతాప్, కోలాటం సురేంద్ర, జనసైనికులు మిద్దె అనిల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళమిట్టలో “జనంలో జనసేన”



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం మంగళమిట్టలో “జనంలో జనసేన” కార్యక్రమంలో బాగంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మరియు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు “గాజు గ్లాస్”ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టారు బాబు, రాచగుల్ల నవీన్, సుహాన్, రమేష్, యాసిన్, బాబ్జి, శ్రీను, నాని, శ్రీకాంత్, సురేష్, బాబి, అహ్మద్, సిద్దిక్, రెడ్డయ్య, నాగరాజ, మహేష్. రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టినరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పత్తి నారాయణ, రాందాసు రామచంద్ర, భీమినేని రమేష్, కట్టారు బాబు, చల్లా మధు, పత్తి నారాయణ, మౌల, రఫీ, కె.ఆర్, కడవకూటి సుధాకర్, నాని తదితరులు పాల్గొన్నారు.


SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ప్రపంచ దేశాల NRI కలయిక
JSP GLOBAL TEAM
సోమవారం, 05 ఫిబ్రవరి 2024

# ఘనంగా జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్ళే విధంగా జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ మరియు శతఘ్ని న్యూస్ సంయుక్తంగా రూపొందించిన 2024 క్యాలెండర్ వివిధ నియోజకవర్గాలలో జనసేన నాయకులచే ఆవిష్కరించడం జరిగింది.

ఆచంటలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యులు, కోనసీమ తిరుపతి వాడపల్లి జనసైనికులు మరియు ప్రవాస సింగపూర్ జనసేన పార్టీ ఎన్నారై సభ్యులు ఏపుగంటి సత్యసాయిబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వర్యులు మరియు కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు చేగొండి హరిరామ జోగయ్య ఆవిష్కరించడం జరిగింది.





ఆచంటలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యులు, కోనసీమ తిరుపతి వాడపల్లి జనసైనికులు మరియు ప్రవాస సింగపూర్ జనసేన పార్టీ ఎన్నారై సభ్యులు ఏపుగంటి సత్యసాయిబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ఆచంట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చేగొండి సూర్య ప్రకాష్ జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.

కొత్తపేటలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యులు, కోనసీమ తిరుపతి వాడపల్లి జనసైనికులు మరియు ప్రవాస సింగపూర్ జనసేన పార్టీ ఎన్నారై సభ్యులు ఏపుగంటి సత్యసాయిబాబు ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది.




తాడేపల్లిగూడెంలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యులు, కోనసీమ తిరుపతి వాడపల్లి జనసైనికులు మరియు ప్రవాస సింగపూర్ జనసేన పార్టీ ఎన్నారై సభ్యులు ఏపుగంటి సత్యసాయిబాబు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024




నందిగామలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యులు మరియు ఆస్ట్రేలియా ఎన్నారై జనసేన నాయకులు గాజుల మురహరి నాయుడు ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.




గుంటూరులో గుంటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నేరేళ్ళ సురేష్ జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.






ముమ్మిడివరంలో శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నిమ్మకాయల నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.

సర్వేపల్లిలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 05 ఫిబ్రవరి 2024







దర్శిలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు మరియు కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టి సమన్వయకర్త వరికూటి నాగరాజు

కనిగిరిలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు మరియు కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టి సమన్వయకర్త వరికూటి నాగరాజు.





కూకట్పల్లిలో శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నిమ్మకాయల నాయుడు ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.




తిరుపతిలో జె.ఎస్.పి ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి కీర్తన.



మార్కాపురంలో శతఘ్ని న్యూస్ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఇమ్మడి కాశీనాథ్.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV





సోమవారం, 05 ఫిబ్రవరి 2024



హైదరాబాదులో శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నిమ్మకాయల నాయుడు ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా కన్వినర్ శశిధర్ కొలికొండ జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.

గుంటూరులో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన మచిలీపట్టణం ఎంపి బాలశౌరి.




మచిలీపట్టణం జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన మచిలీపట్టణం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బండి రామకృష్ణ.



గల్ఫ్ లో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన ఎన్నారై జనసేన నాయకులు.



విజయవాడలో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరించిన నగర జనసేన పార్టీ అధ్యక్షులు మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతిన మహేష్.






జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరణ: రాజోలు



జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఎన్నారై క్యాలెండర్ ఆవిష్కరణ: పాలకొల్లు